## చట్టం సాహితీ లోకం

95814 19999

### ఎలా వర్ణించగలను??



చిత్రము చూస్తే మనసు ఛిద్రము
డొక్కలెండిన బక్క బ్రతుకును
చూసి ఎలా వర్ణించగలను?

తిండి కరువై బ్రతుకు బరువై
చేయిచాచి బిచ్చమెత్తెడి
వాడిని ఎలా వర్ణించగలను?

బక్క దేహము కప్పగాను
బట్టలే కరువైన అభాగ్యుని
దీనస్థితిని ఎలా వర్ణించగలను?

హీనస్థితిలో ఉన్నవాడిని
జాలి చూపుల బేలగాడిని
నేను ఎలా వర్ణించగలను?

తైలసంస్కారం లేనివాడిని
తెల్లమొగమై చూచువాడిని
తగిన రీతినెలా వర్ణించగలను?

చదువుసందెలు లేనివాడిని
పరువు తెలియని పిల్లవాడిని
పట్టుకొని ఎలా వర్ణించగలను?

అమ్మ ఎక్కడో! నాన్న ఎక్కడో!

అసలు చిరునామా లేనివాడిని
అలా...ఎలా...వర్ణించగలను?

కర్మమేదో తెలియనివాడిని
కాలే కడుపు కలిగినవాడిని
కవితలో ఎలా వర్ణించగలను?

పేగు లోపల బాధ పెట్టగ
పేదరికమే శాపమవ్వగ
పేరులేని వానినెలా వర్ణించగలను?


ఈ.వి.వి.ఎస్. వర ప్రసాద్
కవి, తెలుగు ఉపాధ్యాయుడు
తుని. (కాకినాడ జిల్లా)
కలం పేరు : వరశ్రీ

## చట్టం సాహితీ లోకం

95814 19999

### పుట్టుకకు పరమార్థం

అన్ని జీవుల్లోకెల్లా మానవ జీవితం ఉత్కృష్టం
ఎక్కడ పుడతామో ఎందుకు పుడతామో తెలియని వైనం
ఏ జీవికి లేని స్వార్థం మానవునికే సొంతం
అన్ని జీవులు ఆడుతూ పాడుతూ జీవిస్తే
మనిషిది మాత్రం చంచల మనస్తత్వం
తరతరాలకు కూడా పెట్టాలన్న ధ్యేయం
తనువంతా విషం తోనే జీవించటం
అందుకే అన్నారు పెద్దలు పాముకు కోరల్లోనే విషం
ఖలుడుకి మాత్రం నిలువెల్లా విషం
పుట్టుక పరమార్థం తెలుసుకోక తమో, రజో గుణాలతో జీవించడం
సత్వ గుణం వైపు అడుగులు వేయక
పక్కవాడు బాగుపడితే ఓర్వలేని గుణం
ప్రకృతిని చేస్తున్నాడు విధ్వంసం
తను కూర్చున్న కొమ్మనే నరక్కుంటూ
సాగిస్తున్నాడు జీవనం
ఎంత సంపాదించినా ఆరడుగులకే భూస్థాపితం
ఎందుకు ఇన్ని నయవంచనలు
చేస్తున్నావు ఎందుకు ఇన్ని దుర్మార్గాలు దోపిడీలు



కక్షలు కార్పణ్యాలు కల్తీలు మానివేయాలి మనుషులు
ఆపదలో ఉన్న వారికి చేయాలి సహాయం
ఉండాలి జీవితానికి అర్థం పరమార్థం


పేరు: రవీంద్రబాబు అరవా
ఊరు: హైదరాబాద్



## చట్టం సాహితీ లోకం

95814 19999

### ఆపద మొక్కుల వాని భక్తి గేయము



పల్లవి

ఆపద మొక్కుల వాడా
ఓ వేంకటేశా
ఆదుకునే ఇలవేలుపు నీవేనయ్యా
అందరినీ దరికి చేర్చే ఓ తిరుమలేశా
నా అంతరంగమందున నీవే ఉన్నావయ్యా
ఆపదమొక్కుల

చరణం

అనుదినం నీ కడకు అరుదెంతురెందరో
క్షణముల దర్శనమునకై ఎన్నో గంటలెదురు చూస్తారు
నిను దర్శించిన క్షణమున పులకించుదురయ్యా
జీవితమే ధన్యమని భావించెదరయ్యా
ఆపద మొక్కుల

చరణం

దేశ విదేశముల నుండి వచ్చెదరు నీ భక్తులు
కలియుగ వైకుంఠము తిరుమల యని తలతురు
వేల మంది తమ తల నీలాలను ఇస్తారు
తమ మొక్కులను తీర్చుకొని తిరిగి ఇంటికి వెడతారు
ఆపదమొక్కుల

చరణం

నీ లడ్డూ ప్రసాదం ఎంతెంతో తీయనిది
నీ పావన క్షేత్రం మరెంతో దివ్యమైనది
నీ దర్శన భాగ్యముతో తొలగిపోవును పాపములు
ఎన్నిసార్లు దర్శించినా మళ్ళీ దర్శించాలని అనిపించును
ఆపదమొక్కుల

అక్కి నర్సింలు గౌడ్
విశ్రాంత ఉపాధ్యాయుడు
మల్లాపూర్ రంగారెడ్డి జిల్లా
కవి గాయకుడు

## చట్టం సాహితీ లోకం

95814 19999

### ఆమృత ఫలం- మామిడి ఫలం



'అమర ' అనగా అమరుల మొక్క
దేవతా వృక్షం..కల్ప వృక్షమునకు సాటి.

సురులు అమృతం సేవించి మరణాన్ని
జయిస్తే..'అమర '( మామిడి) ఫలం..
మానవాళికి అదృష్ట ఫలంగా దక్కినది.

తేనె, అమృతాల సంఘమం..మామిడి
ఫలమూ, మామిడి రసమూనూ..!

మానవుల జిహ్వ చాపల్యాన్ని
సంతృప్తి పరిచే ఫలం..మామిడి మాత్రమే.
మామిడి రుచి అస్వాధించని జనులు
మహా..అరుదు. పేద, ధనిక బేధం..
ఎంచక.. కొని తినగలిగే మామిడి
పండు..రుచులలో రారాజు..!

మామిడి పళ్లు పలు రకాలు
రుచులు వేన వేళ్ళు.. అమర వృక్షం
పూర్తిగా.. ఉపయగ ఫలం..!

ఆకులు శుభ కార్యాలకు తోరణాలుగా
పిందె, కాయ , పండు..సర్వ వినియోగకరం.
'బంగినపల్లి ' మామిడి పండు రుచి
అద్భుతం, అద్వితీయం,అమోఘం..!

మామిడి.. రుచి అమృతం..అద్భుతం.
మావిడు..ఊట రస మయం.
మామిడి..ఊరగాయ.. జిహ్వ చాపల్యాన్ని
జయించే..సాధనం..!

వేసవి తాకిడికి.. మామిడి జూసు..
తేనెల ఊట..! సర్వ ఫలాలలో
మామిడే " మహ రాజు .. రారాజు ".

విజయకుమార్ గడియా
బెంగుళూరు

## చట్టం సాహితీ లోకం

95814 19999

### శారదా నిలయము (ఇష్టపదులు)



1.
చక్కనగు ప్రదేశము, శారదా నిలయంబు,
చదువుల కది మూలము, శ్రద్ధ నిచ్చెడి తలము,
గురు శిష్య బంధమును గుర్తించిన ప్రదేశము,
అనుభూతుల నిచ్చెడి అపురూప ఆంగణము,
చక్కగా నందరిని సంఘటితమును జేసి
విజ్ఞానము నొసంగు విద్యాలయం బగును,
క్రమశిక్షణను గల్గి, గమ్యంబును జూపెడి
పాఠశాలను కనగ బాళి కలుగు "కృష్ణా"!!

2.
చక్కగా నందరికి సందడిని కలిగించి
సంతసపెట్టు గాదె చదువుల పాఠశాల,
వేసవి సమయంబున విరామంబున కొరకు
మూసివేసిన బడిని ముచ్చటగ తెరిచెదరు,
పాత మిత్రులం జూసి,
పరవశంబు తోడను
కౌగిలించుకుందురు గాదె విద్యార్థులు,
క్రొత్త తరగతులలో క్రొత్తగా యరుదెంచు
విద్యార్థులను జూడ ప్రీతి గల్గు "కృష్ణా"!!

డాక్టర్ కురవి వేంకట కృష్ణ శాస్త్రి, చెన్నై

## చట్టం సాహితీ లోకం

95814 19999

### రామ భక్త హనుమాన్



అంజనీ పుత్రుడు అత్యంత బలశాలి.
వాయునందనుడు, సుగ్రీవుని మంత్రి.
సూర్యుని చెంత విద్య సులభంగ నేర్చేను.
సువర్చలా పతి సుందరాంగుడు హనుమ.


సుందర రూపుడు సుందరా కాండలో
వరము లొసగువాడు వరదప్రదాతుడు
సీతను కనుగొన లంకకు పోయి లంకిణిని చంపి..
నలుదిక్కులందు నడయాడి చూసేను.

అమ్మ జాడ కనుగొన అశోకవనముకు పోయె
జానకమ్మను చూసి చూడామణి యిచ్చె
శ్రీఘ్రముగా పోయి శ్రీరామునికి చెప్పె
వానరుల సాయంతో వారధిని నిర్మించె

రామునికి సాయంగ రణమును చేసే
సౌమిత్రిని రక్షించ సంజీవినిని తెచ్చే
రావణుడు మరణించ రాముని చేరె జనకసుత
అందరికీ పెన్నిధిగా పేరు పొందేను.

శత్రువు గుండెలందు శయనించు వాడు.
రాముని చూసి రామ భక్తుడగా మారి..
రాముని మెప్పించి జీవితం అంకితమొసగె
అభయ ప్రదాతుడు, ఆపదలు పోగొట్టు ఆంజనేయయుడు!

తెలికిచెర్ల రాజ కృష్ణ కామేశ్వర రావు
రిటైర్డ్ సాఫ్ట్వేర్ ఇంజనీర్,
భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ,
ఇస్రో, షార్, శ్రీహరికోట,
సూళ్లూరుపేట, తిరుపతి జిల్లా



## చట్టం సాహితీ లోకం

95814 19999




### ఓపికలో వయస్సులో...!

ఓ మనిషి
గట్టి కవచంలో దాగున్నా
నా మనసు మేత్తది
నిదానంగా సాగుతున్నా
నా వేగం ఊహించలేనిది
స్థానబలంలో ఎవరి సాటి వారిది.
ప్రశాంతంగా ఉంటా
హాయిగా తింటా
తీక్షణంగా పరిశీలిస్తా
ప్రమాదం ఊహిస్తా
అధిక వయసు బ్రతుకుతా
మీకు ఆహ్లాదం అందిస్తా.
నా దర్శనం మేలని తలుస్తావే
నన్ను గృహంలో మేలుకై పెంచుతావే
నా బొమ్మను ధరిస్తావే
మరీ నా బ్రతుకు కోరవా
రక్షించవా
కాపాడవా
నేను మీ కుర్మమును ప్రాధేయపడుతున్నా
నేను మీ కమఠమును ఇబ్బందులు పడుతున్నా
చైతన్యంతో కదులు
ఆలోచనతో మేదులు
జీవుల రక్షించు
మమ్మల్ని రక్షించు...!

డా.యణమనగండ్ల రాజేందర్
వికాస వేదిక కార్యదర్శి
ఇల్లందు, భద్రాద్రి కొత్తగూడెం.




## చట్టం సాహితీ లోకం

95814 19999

### కోణార్క సూర్య దేవాలయం

### కళాత్మక శిల్ప రహస్యాలు!



ఆరోగ్య ప్రదాత సూర్యుడు! నమస్కార ప్రియో భానుహు!

ఈ విశ్వంలో అరుదైన భక్తి త్యాగం విజ్ఞానం శాస్త్రీయ నైపుణ్యం శిల్పకళా వైభవం సంస్కృతికి ప్రతీకగా విశ్వ వారసత్వప్రదేశంగాయునెస్కో గుర్తించిన ఏకైక ఆదిత్యుని దేవాలయం ఒడిశా కోణార్క్!


కోణ అంటే సముద్రతీరం! అర్కఅంటే సూర్యుడు!అందు కోణార్క్ పేరు వచ్చింది! శ్రీకృష్ణ భగవానుని పుత్రుడు సాంబుడు శాపగ్రస్తులై కుష్టు వ్యాధులను పోగొట్టుకోవడా నికి 12 వేలు సం.లు సూ సూర్యునికోసం ఘోరతపస్సు చేయంగతనవ్యాధినయంమైనదిదానికి కృతజ్ఞతగ సాంబుడు ఈ దేవాలయం నిర్మించెను!

ప్రస్తుత కోణార్క దేవాలయం 13వ శతాబ్దంలో, మహారాజు నరసింహదేవుడతన యుద్ధయ విజయాల స్మరణ,సూర్య భక్తి వ్యక్తపరుచుటకుచరిత్రసాక్ష్యం 1200 మందిశిల్పులు,12సం. నిరంతర శ్రమ ఫలితం ఈ ఈ కోణార్క్ దేవాలయం!

దేవాలయం సూర్యదేవుని రథం ఆకారం, ఏడు గుర్రాలు వారంలోని ఏడు రోజులు! ఇరవై నాలుగు భారీ రాతి చక్రాలు రోజులోని ఇరవై నాలుగుగంటల సంకేతాలు. ఈ చక్రాలు శిల్పాలుగా కాక, వాటి నీడ ఆధారంగా క్రమ సమయం ఖచ్చితంగా గుర్తిం చే సూర్య ఘడియారశీ!

ఈ దేవాలయం వెనుక ధర్మ పదుడు బాలుడి త్యాగ గాథ! అయస్కాంత రహస్యం.ప్రధాన విగ్రహం గాల్లో తేలుతాశీడేది! నౌకల దిక్సూచులకు అంతరా యం కలుగుతోందని భావించి అయంస్కాంతాలనుతొలగింనిర్మాణ సమతుల్యత దెబ్బతిని దేవాలయం కూలిపోయింది! ప్రజాధనం! జాతి సంపదకు చిరస్మరణీయ భారతీయ సం స్కృతికి అజరామర చిహ్నం!

డాక్టర్ ప్రాత రాజశేఖర్, ప్రభుత్వ విశ్రాంత గురుకుల ఉపాధ్యాయులు, చోడవరం



## చట్టం సాహితీ లోకం

95814 19999

### నింగి నుండి వానజల్లు



ఆకసాన మేఘములో వెళుతున్నది, వాన జల్లు.
అవని పైన ససేమిరా దిగనన్నది, వాన జల్లు.
ఎండిపోయి బీటవారి బాధపడిన నేలతల్లి
బాధ చూసి ధరణి పైకి వస్తున్నది వాన జల్లు.

నింగి నుండి జారి జారి పడుతున్నది వాన జల్లు.
భూమాతను పలకరించ, వస్తున్నది వాన జల్లు.
అన్నదాత కష్టాలను తగ్గించగ కదిలి, కదిలి
వస్తూనే తొలకరించి, వెళుతున్నది వాన జల్లు.

చెట్టు లేక పుట్ట లేక కరగలేదు, వాన జల్లు.
మేఘమసలు చల్లబడక జరగలేదు వాన జల్లు.
అన్నదాత ఆవేదన చూసినాక మనసు కరిగి,
రాలకుండ గగనములో ఆగలేదు, వాన జల్లు.

ఆకసానన వెళుతూనే అవని వైపు చూసినాది.
వాన జల్లు వేదనతో పంట వైపు చూసినాది.
హృదయమంత కదిలిపోయి, నేనుంటిని, బాధపడకు
అని చెబుతూ వానజల్లు రైతు వైపు చూసినాది.

పుడమి తల్లి నెర్రెలలో మెల్లగాను రాలినాది.
నేల తల్లి మనసుకింత హాయిగాను రాలినాది.
గుట్టలన్ని పలకరించి, ఆపగాను ప్రేమతోడ
వానజల్లు అవని పైన ముదముగాను రాలినాది.

వానజల్లు పడగ జూసి ధరణి మాత మురిసినాది.
రైతు బాధ ఉండదంటు ధరణి మాత మురిసినాది.
అవనికింత ముద్దవెట్టు కర్షకునికి అండదండ
దొరికెనంటు ముదముతోడ ధరణి మాత మురిసినాది.

పేరు: ముక్కా సత్యనారాయణ
ఊరు: పెనుగంచిప్రోలు

